

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | బుధవారం | నవంబర్ 15,2023 | www.navatelangana.com

ఓటర్ స్లిప్పులను 100 పంపిణీ చేయాలి: కలెక్టర్




నవ తెలంగాణ- కందనూలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని, సి విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు నిర్ధారణ అయితే వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ,1950, సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, వివిధ అంశాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి, ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులను సత్వరమే పరిశీలిస్తూ, వెంటదివెంట ఎన్నికల సంఘానికి సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పంపించాలని సూచించారు. సి.విజిల్ ఫిర్యాదులను వెంటదివెంట పరిశీలిస్తూ క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదికలు అందించాలన్నారు. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు నిర్ధారణ అయితే వెంటనే పోలీస్ కేసులు నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారురిసీవింగ్ కేంద్రాలలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక బ్యాలెట్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 15వ తేదీ నుండి జిల్లాలోని ప్రతి ఓటర్లకు ఓటర్ స్లిప్పులను సంబంధిత బిఎల్ఓ ల ద్వారా పంపిణీ చెయ్యాలని ఆదేశించారు. ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పుల పంపిణీ ఈనెల 22వ తేదీ నాటికి 100% పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సి విజిల్, 1950, ఫిర్యాదుల కేంద్రం ద్వారా ప్రతి ఫిర్యాదును జవాబుదారితనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, ఎన్నికల నోడల్ అధికారులు రమాదేవి, లక్ష్మప్ప, పత్య నాయక్, కార్తీక్ కుమార్, కృష్ణ ఆర్వోలు గోపి రామ్, వెంకట్ రెడ్డి, ఎన్నికల సెక్షన్ సూపర్డెంట్ జాకీర్ అలీ, ఎన్నికల సిబ్బంది బాలరాజ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల వైపు పరుగులు

- ప్రచారంలో ప్రధాన పార్టీల నాయకులు
- నేటితో నామినేషన్ల ఉపసంహరణ పూర్తి
- ఓటేయాలని అధికార పార్టీ నాయకులు



బుధవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యో అవకాశం ఉంది. ఇక ప్రచార రథాల ద్వారా పల్లెలను కలియ తిరిగడానికి అన్ని హంగులు సీద్ధం చేసుకున్నారు. పనులు చూసి ఓటేయలని బీఆర్ఎస్ నాయకులు చెబుతుంటే...అవినీతికి పాల్పడిన నాయకులను ఓడించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిస్తున్నారు. తెలంగాణ తెచ్చిన పార్టీకి 10 ఏళ్ల అవకావం ఇచ్చారు ఇప్పుడు ఇచ్చిన పార్టికి ఒక అవకాశం ఇవ్వాలని కొరుతున్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలో నిమగ్నం అయ్యాయి. ఇప్పటికే నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ పూర్తయ్యింది.12 నియోజకవర్గాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు బరిలో ఉన్నారు. స్వతంత్ర్య అభ్యర్థులు తప్ప మిగితా వారెవ్వరూ... ఉపసంహరించుకునే అవకాశాలు లేవు. వనపర్తి నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి చెన్నరాములు నామినేషను మాత్రమే తిరస్కరించారు.మిగితా వారంత రంగంలో ఉన్నారు. బుదవారంతో ఉపసంహరణ పూర్తయ్యి ఇక ప్రచారం మొదలు పెట్టాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వార్తలు లోపలి పేజీల్లో...

ఘనంగా రుక్మిణీకి సన్మానం



నవతెలంగాణ- వనపర్తి

ఖో ఖో జాతీయ క్రీడాకారిని, గోల్డ్ మెడలిస్ట్, వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం 'యాపర్ల గ్రామానికి' చెందిన కావలి రుక్మిణీ నీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు. యాపార్ల గ్రామానికి చెందిన 'కావలి రుక్మిణీ' ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం వికారాబాద్ సంగం లక్ష్మి భాయ్ జూనియర్ కాలేజి లో చదువుతూ అండర్ 17 ఖో ఖో భారత్ టీమ్ కు తెలంగాణ రాష్ట్రం నుండి సెలెక్ట్ కావడం అభినందనీ యమన్నారు. మలేషియా మెలకలో ఇండోర్ స్టేడియం అక్టోబర్ 12 నుండి 15 వరకు జరిగిన ఇంటర్నేషనల్ కో కో క్రీడా ఫైనల్స్ లో భారత జట్టు గెలిచి గోల్డ్ మెడల్ సంపాదించారని తెలిపారు. కావలి రుక్మిణిని తల్లిదండ్రులు కావలి వీరాస్వామి, వీరమని లు ప్రిన్సిపల్ డాక్టర్ గోపి శెట్టి రమణమ్మ, పిఈటీ లు రఘు, కళావతి ప్రోత్సహించారన్నారు. ఢిల్లీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు మంత్రికి అధికారులు వివరించారు. అంతకు ముందు అంతరాష్ట్ర ఖో ఖో లో మహారాష్ట్ర సబ్ జూనియర్స్, ఒడిషా జూనియర్స్, మహారాష్ట్ర సీనియర్స్, వెస్ట్ బెంగాల్ జూనియర్స్ లో రాణించి జాతీయ జట్టు కు అక్కడ నుండి ఎంపిక కావడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట బిఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్, నీలస్వామీ, మాధవరావు సునీల్ వాల్మీకి, యాపర్ల గ్రామస్థులు బీసాన్న, డాక్టర్ ఆనంద్, కురుమయ్య మరియు రుక్మిణీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నేటి పిల్లలే రేపటీ పౌరులు



నవతెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేటి పిల్లలే రేపటీ పౌరులని నవతెలంగాణ పబ్లిషింగ్ హౌజ్‌ను జిఎం వాసు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జవహార్ లాలల్ నెహ్రు జయంతి సందర్భంగా నవతలంగాణ పబ్లిషింగ్ హౌజ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలు వారి బంగారు భవిష్యత్‌కోసం పుస్తకాల అవసం మన్నారు. పుస్తక ప్రధర్శన శాలలో బాలసాహిత్యం, ఖగోళ చరిత్ర, మాహా నీయుల సందేశాలు, తధితర అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వీటిని అన్ని సామాజిక తరగుతులు ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఒక చినిగిన చొక్కనైనా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న మహానీయడి మాటలు గమనంలో ఉంచుకొని పుస్తకాదరణ పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పబ్లిషింగ్ హౌజ్ నిర్వహకులు సతీష్ ,నవతెలంగాణ రీజియిన్ మేనేజర్ ఎం కార్తీక్, డెస్క్ ఇంచార్జీ భాస్కర్,నవతెలంగాణ డివిజన్ ఇంచార్జీ ప్రవీణ్, బాబు, అక్కౌంటెంట్ దిలీప్, వంశీ పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డితోనే అభివృద్ధి

నవతెలంగాణ -వనపర్తి

గడిచిన 5 ఏండ్లలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి మీ కండ్ల ముందు పెట్టారని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పార్టీ కార్యాలయం వద్ద బి.అర్. యస్ అనుబంధ సంఘం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే మన పిల్లల భవిష్యత్తు బాగుడాలంటే నిరంజన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని అదేవిధంగా నిరంజన్ రెడ్డి అనేక కార్యాలయాలు తీసుకొచ్చి ఆటో యూనియన్ కార్మికుల మరింత ఉపాధి అవకాశాలు కలిపించారన్నారు. ప్రజలకు మన అభివృద్ధి కార్యక్రమాలు వివరించి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపనిచ్చారు.



ఈ కార్యక్రమంలో ఛైర్మెన్, వైస్ చైర్మన్లు గట్టు యాదవ్, వాకిటి.శ్రీదర్,పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,ట్రాన్స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ ఆవులరమేష్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ యూనియన్ నాయకులు గంధం.రాజు, రావూఫ్, గుర్రం.శ్రీను,అశోక్,అనిల్ పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు : జిల్లా కేంద్రం లోని 6వ వార్డుకు చెందిన కంచె అంజి ఆధ్వర్యంలో 250 మంది బిజేపీ నాయకులు నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
బుధవారం | నవంబర్ 15,2023 | www.navatelangana.com

దోపిడీ రాజ్యం నుంచి తొందర్లోనే విముక్తి

- పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి

మహమ్మదాబాద్ : దోపిడీ రాజ్యం నుంచి తొందరలోనే తెలంగాణకు విముక్తి లభిస్తుందని పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చౌదర్పల్లి, పెద్ద తండా, మంగంపేట్, మొకార్లబాద్, లింగయపల్లి, ముందలి తండా, కూచ్చమిది తండా,వెన్నెల తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ,డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి రంగ్య ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి,నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి, సుంకి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,సుంకి రెడ్డి సతీష్ రెడ్డి, ముకుందం,యాదయ్య లక్ష్మి కాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే



బాలానగర్ : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా ఆయా పార్టీల అభ్యర్థులు గుడిలు, .గోపురాలలో పూజలు నిర్వహిస్తున్నారు. బాలానగర్ మండలంలోని మదంపల్లి దర్గా వద్ద ఉర్సులో పాల్గొన్న జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి మంగళవారం ప్రార్థనలు నిర్వహించారు. అక్కడ ముస్లి మత పెద్దలతో చర్చించి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. మీలాంటి సేవలు మాకు ఎంతో అవసరమని అందుకే ఈ నెల జరగబోయే 30న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మత పెద్దలను కోరారు. ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి. జీసీ చైర్మన్ వాళ్యనాయక్, గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్., మండల ప్రజా పరి షత్ ఉపాధ్యక్షులు వెంకట చారీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివా సరావు, జగన్ నాయక్ న్యాయవాది రామస్వామి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు .ఎంపీటీసీలు, కార్యకర్తలు ప్రార్థనలో పాల్గొన్నారు.

10 దాటినా పాఠశాలకు హాజరుకాని ఉపాధ్యాయులు

- ఆరుబయటే వేచి చూస్తున్న విద్యార్థులు



బాలానగర్ : రాజాపూర్ మండలం సింగమ్మగూడ తాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలో విధులు నిర్వహి స్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణయ్య మంగళవారం ఉదయం 10.00 గంటల సమయం దాటినా పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే ఉపాధ్యాయుల కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం 9.30 గంటలకు పాఠశాల ప్రారంభం కావాల్సి ఉండగా.. సమయం పది దాటినా ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే నిరీక్షించారు. 10 గంటల ఐదు నిమిషాలకు పాఠశాలకు చేరుకున్న శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడిని పాఠశాలకు లేటుగా వచ్చారు. అని ప్రశ్నించగా ఈ రోజు లేటయిందని, ఎప్పుడూ సమయానికే వస్తామని జవాబు ఇచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు తాము ఇష్టాను సారముగా వస్తు కాలం గడుపుతున్నారని తండావాసులు తెలిపారు. ఉపాధ్యాయులు హైదరాబాద్. మహబూబ్నగర్లో నివాసం ఉంటూ సమయపాలన పాటించకుండా పాఠశాలలకు హాజరవు తున్నారని తెలిపారు. సాయం త్రం మూడు గంటలకే తమ నివాసాలకు వెళ్లిపోతున్నారు.ప్రభుత్వం పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని స్థానికులు తెలిపారు .ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు తెలియని పరిస్థితిలో ఉండటంతో కొంతమంది పేరెంట్స్ తమ పిల్లలని పైసలు కోసం జడ్చర్ల. షాద్నగర్ పట్టణాలకు పంపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అడ్రస్ లేని ఎంఈఓ.

నాలుగు మండలాలకు ఓకే ఎంఈఓ ఉండటంతో ఆయన ఎప్పుడు వస్తారో..ఎప్పుడు పోతారో.. తెలియని పరిస్థితి నెలకొన్నది మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలో ఉన్న హెడ్మాస్టర్ వెంకటయ్య నవపేట. రాజాపూర్. బాలానగర్ మండలాలను ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఎప్పుడు తనిఖీ చేసిన పాపాన పోలేదు.

నియోజకవర్గ కో ఆర్డినేటర్ల నియామకం

మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, బెక్కరి అనిత ఎన్నికల అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్లుగా నియామకమయ్యారు. వారికీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా బెక్కరి మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా అనిత నియమితులయ్యారు. ఎన్నికల ప్రచార సరళి, జాతీయస్థాయి నేతల ప్రచారం తదితర అంశాలపై స్థానిక నేతలతో కోఆర్డినేటర్లు సమన్వయం చేయనున్నారు. వీరి నియామకంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డి సతీమణి ప్రతిమరెడ్డి



గండీడ్ : గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డి సతీమణి ప్రతిమరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పగిడ్యాల, బల్సర్ గొండ, కొండాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి జరిగిన అభివృద్ధి,మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను వివరి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలవేళ మాయ మాటలు చెప్పి ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయమాటలు నమ్మొద్దని, గ్రామాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. పరిగి గడ్డపై గులాబీ జెండాను ఎగరవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ , మండలాధ్యక్షుడు పెంట్యా నా యక్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మి వెంకట్, పీఏసీఎస్ వైస్ చై ర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచులు అన్నసారం రాణి, వన జ కరుణాకర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపల్లిలో కాంగ్రెస్, బీజేపీలు ఖాళీ

రాజాపూర్ : మండలంలోని ఇబ్రహీంపల్లిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 70 మంది యువకులు, మహిళలు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సంధ్బంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఇచ్చిన హామీకి నేడు ఎర్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా"సి. లక్ష్మారెడ్డిని కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మేకల శ్రీశైలం యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ల నర్సింహులు, స్థానిక సర్పంచ్ సభవాట్ బన్నీ, నర్సింహ నాయక్, ఉప సర్పంచ్ మహిపాల్, మండల పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

రాజాపూర్ మండల్ దొండ్లపల్లి గ్రామపంచాయతీ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి, అబద్దాలు చెప్పి మాకు ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 3 గంటల కరెంటు వద్దు కేసీఆర్ ఇచ్చే 24 గంటల కరెంటే కావాలని, కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు వెంకటేష్, రాజేష్ యాదవ్, ఆశన్న యాదవ్, చాకలి రమేష్, అనిల్ యాదవ్ వీరందరికి జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పిల్లలకు నెహ్రూ జీవిత విశేషాలు చెప్పండి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్



మహబూబ్ నగర్ : పాఠశాల విద్యలో చదువుకునే ప్రతి విద్యార్థికి జవహర్లాల్ నెహ్రూ జీవిత విశేషాలు చెప్పాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రెయిన్ బో ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. రెయిన్ బో రంగో త్సవంలో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో గత కాలంలో ఉన్నత జీవితాలు గడిపిన మహనీయుల జీవిత విశేషాలు చెప్పాలని గుర్తు చేశారు నెహ్రూ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం రంగోత్సవంలో విజేతను గా నిలిచిన వారికి సీనియర్ జూనియర్ విభాగాలలో మొదటి బహుమతి రూ.5000లు, రెండో బహుమతి రూ.3000లు, మూడవ బహుమతి రూ.2000 క్యాష్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత వైస్ ప్రిన్సిపాల్ నరేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌వీఎస్‌లో..

జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రి మెడికల్ కాలేజీలు బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. చిన్నపిల్లల విభాగంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. చిన్న విభాగల హెచ్ ఓ డీ వెంకట్రాంరెడ్డి మాట్లాడారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు..

రాజాపూర్ : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. బహుమతులతో పాటు క్రీడాకారులకు చాక్లెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాలానగర్ : ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సీఈవో శ్యాంసుందర్ ఉడిత్యాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరిని అమ్ముకొని అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
బుధవారం నవంబర్ 15,2023 www.navatelangana.com

అభివృద్ధి బాటలు వేస్తా

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి



ఊట్కూర్ : ప్రతి గ్రామానికి అభివృద్ధి బాటలు వేస్తానని బీఎస్పీ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని ఓబ్లా పూ ర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విజేఆర్ ఫౌండేషన్ అధినేత బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం బీఎస్పీ లో చేరిన వారికీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ నాయకులు పాలెం వెంకటయ్య , బండారి చంద్రశేఖర్ , బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో సరిత



ధరూర్: గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో క్రీడాకా రులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ మార్ని ంగ్ వాక్ చేశారు.. క్రీడాకారులతో కలిసి సెటిల్ ఆడారు. అనంతరం కొత్త బస్టాండ్ సమీపంలోని పోస్ట్ ఆఫీసు దగ్గరున్న దౌలత్ టీ స్టాల్ యజమాని, అక్కడ వచ్చిన కస్టమర్లతో, ఉద్యోగస్తులతో కలిసిటీ తాగరు. అలాగే క్రిష్ణవేణి చౌరస్తా లోని వ్యాపార సముదాయాల ను తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంబడి కాంగ్రెస్‌నాయకులు మధుసూదన్ బాబు, గంజిపేట్ తిమ్మప్ప, ఎల్లప్ప, రాముయాదవ్,ఇమ్మానుయేల్, కొత్త గణేష్, షాష తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే నెట్టెంపాడు గ్రామంలో పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఆయా కార్యక్ర మాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,జాకీర్, నరసింహ, అంజి , ఆర్ బసవరాజు స్వామి, గిర్ని జగదీష్, నాగయ్య స్వామి , ఎం.డీ. ఇస్మైల్, కొత్త ఇంటి నరసప్ప, కొత్త ఇంటి రామకృష్ణ, కొత్త ఇంటి రాజు, కురువ వెంకటన్న, బోయ గోవిందు, ఫతేపురం వెంకటన్న, వాకిటి సద్దలు, శ్యామ్, కొమ్ము ఎర్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఎస్పీ ప్రచారం

మరికల్ : మండలంలోని తీలేర్,వెంకటపూర్, పల్లెగడ్డ గ్రామాల్లో మంగళవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బోదిగెలి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం వస్తేనే అందరికీ సామాజిక న్యాయం జరుగు తుందని, బీఎస్పీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, అశోక్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఊట్కూర్ : మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు లింగం జలాల్. కుర్షిత్ సాబ్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న నూతన పథకాలపై ప్రజ లకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే గెలుపు

- బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు వరం
- ఎన్నికల ప్రచారంలో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





ధరూర్ : ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే గెలుపు తథ్యం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో చెన్నారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ బలపర్చిన గద్వాల బీఆం్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు ,యూత్ సభ్యులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలం గాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను గడప గడపకు వెళ్లి వివరించా లన్నారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను బీఆర్ఎస్ పార్టీ అధికా రంలోకి రాగానే అందించనున్నట్లు పేర్కొన్నారు.నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నిక ల్లో సీఎం కేసీఆర్‌ని, గద్వాల ఎమ్మెల్యేని మరొసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు డీ.ఆర్ విజయ్, రైతుబంధు సమితి మండల అధ్య క్షులు ఈశ్వరయ్య , సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ దౌ లన్న, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ స్వామి , కో ఆప్షన్ మెంబర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నర్సింహులు, మహిళా విభా గం మండల అధ్యక్షురాలు సుజాత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అబ్రహం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ,శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ సుధా కర్‌రెడ్డి , విజయ రెడ్డి, రాజారెడ్డి, సత్యరెడ్డి, బెంకన్న, వెంకటేష్ నాయుడు, డీ.ఆర్ శ్రీధర్, రామన్న, కురువ శ్రీనివాసులు,మల్లి కార్జున్‌రెడ్డి,తిరుమలరెడ్డి, చక్రధర్ రెడ్డి , మేనేష్ మారోజు, జనార్దన్‌రెడ్డి,రఘునాథ్‌రెడ్డి, హనుమంత రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రామకృష్ణ నాయుడు, కురుమన్న, చంద్ర శేఖర్ రెడ్డి, నాగన్న , నాసిర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి , ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

గట్టు : మండలంలోని చాగదోణ గ్రామానికి చెందిన బీజేపీ యూత్ నాయకులు గుడిసె శేషాద్రి కుటుంబం , బీజేపీని వీడి గట్టు ఎంపీపీ జే. విజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుడిసె శివప్ప. బీ.గురన్న , గుడిసె నరసింహులు , సుదర్శన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవంతో బతుకుదాం

- గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : ఆత్మగౌరవంతో బతుకుదాం అని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం జోగు లాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని మైలగడ్డ, మండ లంలోని అల్వాల్ పాడు గ్రామా లలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడారు. నడిగడ్డలో పేద ప్రజలంతా ఆత్మగౌరవంతో బతుకుదామని, కుటుంబ పాలనలో అభివృద్ధి అంతా శూన్యమేనని గద్వాల నియోజకవర్గంలో ఆత్మగౌరవం, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాటం చేద్దామని ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపై బహుజన జెండా ఎగురవేసి గద్వా ల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామని తెలిపారు. నడిగడ్డ మార్పు కోసం నడిగడ్డ ప్రజల ఆకాంక్ష కోసం, విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కావాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని అన్నారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్ గ్రామస్తులు పూలవర్షం కురిపించి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,ఆయా మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



ఘనంగా బాలల దినోత్సవం

ధన్వాడ : మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకులంలో మంగళవారం బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ సహచరులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ గా కె. తిరుమలేశ్, గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ గా కె. సురేష్, ప్రిన్సిపాల్ గా పి. మోహన్, వైస్ ప్రిన్సిపాల్ గా ఎస్. ధర్మా, గురుకుల సెక్రటరీగా కె. శ్రీకాంత్ వ్యవహరిస్తూ స్వయం పరి పాలన దినోత్సవం ఆసక్తిదాయకంగా నిర్వహించారు. విద్యార్థులను గురుకుల ప్రిన్సిపాల్ ఎం రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ పి సురేష్ రావు, నాగమణి, కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభిన ందించారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణలో జాతీయ బాలల దినో త్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బహు మతు లను ప్రధానం చేశారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపల్ రాజా రాం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణిం చాలని సూచించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు.

ఊట్కూర్ : మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ సెంటర్‌లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. బాల బాలికలకు మిఠాయిలు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పణ ఉపాధ్యాయులు రవికుమార్ సామాజిక కార్యకర్త నారాయణ,కో క్కు నర్సింలు అంగన్వాడీ టీచర్ లక్ష్మి తుపాటు విద్యార్థులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా బాలల దినోత్సవం

అయిజ : స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు ఆధ్వర్యంలో బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. భారత్ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురష్క రించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శ నలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం డీ రాములు, శర్మ, రాజేశ్వర్ రెడ్డి, సంపూర్ణ, జైపాల్ రెడ్డి, తిమ్మప్ప, భాస్కర్, ఎన్ సీ సీ ఆఫీసర్ లక్ష్మన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు రఘు, ఆర్ట్ టికే పరుశురాముడులు పాల్గొన్నారు.



అలంపూర్: అలంపూరు పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో మంగళవారం బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాప కురాలు కళ్యాణమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా పాఠశాల డైరెక్టర్ కెఎన్ వీ రవి ప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్ పి.నాగలక్ష్మి నెహ్రూ, కళ్యాణమ్మ చిత్రపటాలకు చిత్రాలకు మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు నెహ్రూ జీవిత విశేషాలను ఉపన్యా సాలు, కవితలు, పాటల ద్వారా వివరించారు. కొందరు విద్యార్థులు నెహ్రూ వేషధారణతో ఆకట్టుకున్నారు. పాఠశాల వ్యవస్థపకురాలు కళ్యాణమ్మ జీవిత విశేషాలను, వారు సాధించిన విజయాలను వివరించారు. విద్యార్థు లందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాశ్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

గువ్వల బాలరాజును రక్షించుకుంటాం

- మారెడు ఈశ్వర్, ఓయు జేఏసి విద్యార్థి నేత



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రజాస్వామ్య దేశంలో దాడులు చేయడమనేది సాహేతుకమైన చర్య కాదని ఓయు జేఏసి విద్యార్థి నేత మారెడు ఈశ్వర్ అన్నారు. తెలంగాణ పిలుపు - భారాసా గెలుపులో భాగంగా మంగళవారం నాడు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు నివాస గృహములో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దళిత ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రేసు పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అతని అనుచరులు ఉద్దేశపూర్వకంగా చేసిన దాడులను ఉస్మానియా విద్యార్థి జేఏసి వేదికగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బుద్దుడు, పూలే, బాబాసాహేబ్ అంబేడ్కర్‌లు సూచించిన గమనంలో నిత్యం ముందుండి నడిచేటటువంటి వారు దళితులని అన్నారు. అలాంటి దళిత ఎమ్మెల్యేపై భౌతిక దాడులు చేయడమంటే యావత్తు దళితులపై దాడి చేయడమేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉస్మానియా విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారని, ఎంతోమంది విద్యార్థుల బలిదానాల వల్ల సాధించుకున్న తెలంగాణాలో నేడు ఉస్మానియా విద్యార్థులను అడ్డమీది కూలీలుగా అభివరిస్తున్న పీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నాడు సమైక్య వాదనను తలపై మోసిన, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్ష తెలియని, ఉద్యమంలో ఏనాడు పాల్గొనని పీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడి ప్రజలను మమేకం చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం శోచనీయమన్నారు. తెలంగాణా వాదులపై, అభ్యర్థులపై దాడులకు ప్రణాళిక రూపొందించి గూండాలను గ్రామ గ్రామానికి పంపుతున్న రేవంత్ రెడ్డి దీనికిపూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ఏనాడు రేవంత్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని, మరోమారు ఇలాంటి దాడులకు పూనుకుంటే ఓయు విద్యార్థుల మంతా వాలిపోయి గువ్వల బాలరాజును రక్షించుకుంటామని ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో ఓయు జేఏసి నేతలు, విద్యార్థులు సురేష్, చంద్ర శేకర్, ప్రవీణ్, రవి, రాకేశ్ వర్మ, అజ్జు, విగ్నేశ్ పాల్గొన్నారు.

జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

నవ తెలంగాణ -వంగూరు



వంగూరు మండలంలోని తిరుమలగిరి తిప్పారెడ్డిపల్లి సర్వారెడ్డిపల్లి తండా వెలుమలపల్లి మిట్ట సదాగోడ్ ఉల్పరా కోనాపూర్ గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. తిప్పారెడ్డి పల్లి గ్రామంలో టిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి వైఖరి నచ్చకపోవడంతో బీఆరెస్ పార్టీకి రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు సర్పంచ్ మల్లయ్య పరశురాములు జడ్పిటిసి కెవియన్ రెడ్డి కొయ్యల శ్రీను సీఎం రెడ్డి అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య పాండురంగారెడ్డి అల్వాల్ రెడ్డి రంగారావు నారాయణరెడ్డి వెంకటయ్య విష్ణు బద్య నాయక్ రాజు జంగయ్య షేర్ ఖాన్ గెల్వాల్ రావు యాదగిరిరావు మండల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి నాంది బీఆర్ఎస్

నవతెలంగాణ -వంగూరు



టిఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా రంగాపూర్ పోల్కంపల్లి వెంకటాపూర్ డిండి చింతపల్లి గ్రామాలలో ముమ్మరంగా తాజా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రచారాన్ని నిర్వహించి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలని అన్నారు . దండుబాట సీసీ రోడ్లు కళ్యాణ లక్ష్మి రైతు బంధు దళిత బంధు రైతులు పండించిన వడ్లు కొనడం ఇంటికి నల్ల ప్రతి గ్రామంలో సిసి రోడ్లు లక్షల కోట్లతో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించిన నని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌడీ ఇజం తో పాటు హాస్పిటల్ పేరిట పేద ప్రజల కడుపుకోతలు కోసి వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పరిచిన ఘనత నదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి సర్పంచ్ బత్తిని సరిత రవీందర్ రెడ్డి ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, పిఎసిఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహ రెడ్డి, మాజి మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, శ్రీపతిరావు అంజయ్య సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు అంకూరి అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, ప్రవీణ్ రెడ్డి వెంకటేశ్వరరావు ఆనంద్ రెడ్డి కంపల్లి దేవా మల్లేష్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

నవతెలంగాణ - వనపర్తి

జిల్లా కేంద్రంలోని మంత్రి నిరంజన్ రెడ్డి నివాస గృహంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సహదేవ్ యాదవ్, ఉప సర్పంచ్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో చందాపూర్ గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, నాచహళ్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మనోహర్ ఆధ్వర్యంలో 8 మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, క్రమశిక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, పాల్గొన్నారు.

పల్లెల వైపు పరుగులు

- ప్రచారంలో ప్రధాన పార్టీల నాయకులు
- నేటితో నామినేషన్ల ఉపసంహరణ పూర్తి
- ఓటేయాలని అధికార పార్టీ నాయకులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నామినేషన్ల గడువు ముగిసింది.మంగళవారం, బుధ వారాలలో నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యి ఇక ప్రచార రథాల ద్వారా పల్లెలను కలియ తిరిగడానికి అన్ని హంగులు సిద్ధం చేసుకున్నారు. పనులు చూసి ఓటేయలని బీఆర్ఎస్ నాయకులు చెబుతుంటే...అవినీతికి పాల్పడిన నాయకులను ఓడించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిస్తున్నారు. తెలంగాణ తెచ్చిన పార్టీకి 10 ఏళ్ల అవకావం ఇచ్చారు ఇప్పుడు ఇచ్చిన పార్టికి ఒక అవకాశం ఇవ్వాలని కొరుతున్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలో నిమగ్నం అయ్యాయి. ఇప్పటికే నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ పూర్తయ్యింది.12 నియోజకవర్గాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు బరిలో ఉన్నారు. స్వతంత్ర్య అభ్యర్థులు తప్ప మిగితా వారెవ్వరూ... ఉపసంహరించుకునే అవకాశాలు లేవు. వనపర్తి నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి చెన్నరాములు నామినేషను మాత్రమే తిరస్కరించారు.మిగితా వారంత రంగంలో ఉన్నారు. బుదవారంతో ఉపసంహరణ పూర్తయ్యి ఇక ప్రచారం మొదలు పెట్టాలి. ఇప్పటికే ప్రధాన అభ్యర్థులు ప్రచార రథాలను సిద్ధం చేసుకొని పల్లెలు కలియ తిరుగుతున్నారు. తమ పార్టీ గుర్తుకే ఓటేయాలని పాటలు పాడి పల్లెలలో సందడి చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుండే గ్రామాలలోకి కార్లు, జీపులు, ప్రచార రథాలు వస్తున్నాయి. ఉదయం 9 దాటితే గ్రామాలలో వ్యవసాయ కూలీలు పొలం పనులకు పోతారు.అందుకే ఆరు గంటల నుండి రాత్రి 10 దాక ప్రచారం నిర్వహిస్తున్నారు. వ్యవసాయ పనులు చేస్తున్నట్లు పోటోలు దిగి ఓట్లు అడుగుతున్నారు. బీఆర్ఎస్‌లో చేరికలు తగ్గలేదు. ప్రతిరోజు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానిస్తున్నారు. ముఖ్యంగా యువత మహిళలు, విద్యార్థులు,ఫింఛను తీసుకునే వారిపై దృష్టి పెట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇక నేటి నుండి ప్రచారం రసవత్తరంగా మారనుంది. కాంగ్రెసు వారు సైతం ప్రచార హెూరు పెంచనున్నారు. బీజేపి,బీఆర్ఎస్ నుండి ముఖ్య నాయకులను పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పుతున్నారు. నాగర్‌కర్నూల్‌లో మొన్నటి వరకు బీజేపిలో ఉన్న రాష్ట్ర నాయకులు కొండ మణెమ్మ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. అంతకు ముందు ఈశ్వర్‌రెడ్డి సైతం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. గ్రామాలను చుట్టుముట్టి సామాన్య రైతు, కూలీలను పార్టీలో చేర్చి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.

నియోజకవర్గాన్ని విద్యారంగంలో అభివృద్ధి చేస్తా..

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అన్నారు. మండలంలోని మార్చాల, జిల్లెల్ల, ఎంగంపల్లి గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా మార్చాల గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కసిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. రోడ్డుపై కూర్చున్న వృద్ధుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 4000 ఇస్తామని చెప్పారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ పాలనపై విరక్తి చెందిన ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరు కుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు ప్రజలకు మాయమాటలు చెబు తున్నారని వారి మాటలు నమ్మి మోసపోతే నియోజక వర్గం మరో ఐదేళ్లు అభివృద్ధిలో వెనకబడుతుందని అన్నారు. బిజెపి అభ్యర్థి ఆచారి గెలిస్తే రైల్వే లైన్ తెస్తా అనడం హాస్యాస్పదంగా ఉందని, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉండి రైల్వే లైన్ విషయంలో ఏనాడైనా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టేందుకు బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని కోరారు. విద్యా రంగంలో నాకు అనుభవం ఉన్నందున ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కల్వకుర్తి నియోజకవర్గాన్ని విద్యారంగంలో అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. డబ్బులు సంపాదనకు రాజకీయాలలోకి రాలేదని సొంత నియోజకవర్గానికి నా వంతు సేవలు అందించేందుకే వచ్చానని స్పష్టం చేశారు. కొంతమంది మూరు?లు నాపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని, వాటిని వారి విజ్ఞతకే వదిలేస్తానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించే నాయకులను ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కల్లబొల్లి కబుర్లు చెప్పి గెలుపొందిన తర్వాత ప్రజల సమస్యలు పట్టించుకోని నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. నియోజవర్గంలోని అన్ని మండలాలలో పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉందని ఓటు అనే ఆయుధంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని అన్నారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అర్జున్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, సత్యం నాయకులు అమ్రాబాద్ సురేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అసత్యపు మాటలు : కాంగ్రెస్

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ సమావేశంలో అసత్యపు మాటలు మాట్లాడిన బి.ఆర్.ఎస్ నాయకులు వెల్టూర్ గ్రామానికి నీళ్ళు తెచ్చింది బిఆర్ఎస్ నాయకులు గువ్వల బాలరాజు అని అసత్యపు మాటలు మాట్లాడిన నాయకుల మాటలను వెల్టూర్ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ రంగరెడ్డి వెల్టూర్ గ్రామలొ కెఎల్ఐ మరమ్మతుల కోసం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సొంత ఖండించారు. డబ్బులతో చేయించారనారు. . గువ్వల బాలరాజు వెల్టూర్ గ్రామానికి కే ఎల్ ఐ సహకారం అందించలేదు ఇడ్ల పై ఉన్న 11 కెవిలైన్ తొలగించాలని గువ్వల బాలరాజుకు ఎన్ని సార్లు చేపిన పటించుకొవలేదు. గ్రామ ఎంపిటిసి కష్ట పడి 11 కె వి లైన్ తొలగించారు. మన వెల్టూర్ గ్రామం ఎమ్మెల్యే సహకారం లేకుండా మన గ్రామంలో ఉన్న మేకల గొర్రె సంత డబ్బులతో గ్రామ అభివృద్ధి చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి రంగరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెమొని లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుంకరి నాగార్జున, బాపు దొర, గుద్దటి రాజమౌళి, దేవర్ల వెంకటయ్య, మర్యాద రంగారెడ్డి, పాల్గొన్నారు.



ప్రజలు ఆలోచించి ఓటు వేయండి :ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ చీకటి రోజులే వస్తాయని.. గత 55 ఏళ్లలో కనీసం తాగునీటి సరఫరా కూడా సరఫరా చేయలేదని ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి విమర్శించారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని తిమ్మనపల్లి రేవల్లి గ్రామాల్లో పర్యటిస్తు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మూడు గంటల కరెంటు కావాలా... కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంటు కావాలా.. ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. రైతుల గోసను ఎవరైనా పట్టించుకున్నారా.. దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మళ్లీ మన కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విడతలవారీగా పెన్షన్లు ఐదువేలకు పెంచుతాం అనీ, రైతుబంధును ఏడాదికి ఎకరానికి 16 వేలకు పెంచుతాం.. ప్రతి ఇంటికి ఐదు లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని వర్తింపజేస్తాం అని అన్నారు. గత తొమ్మిదేళ్ల పాలన చూసారు.. ప్రభుత్వం అమలుచేస్తున్నా సంక్షేమ పథకాలు మీ ముందరే ఉన్నాయి ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోండి అని అన్నారు. ఎలక్షన్లప్పుడు వచ్చి ఉచిత హామీలు ఇచ్చే టూరిస్టుల మాటలు నమ్మి మోసపోయి గోసపడొద్దు అనీ ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్క రాదజంగయ్య, వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి, సర్పంచులు రాజయ్య, సుదర్శన్, బొబ్బిలి సునీత సాంబశివుడు, ఆంజనేయులు, శ్రీను నాయక్, వనజ బాలస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలి..

- మహబూబ్ నగర్ అదనపు కలెక్టర్ యాదయ్య

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా ఆదనపు కలెక్టర్ డిఆర్‌డిఓ యాదయ్య అన్నారు. మంగళవారం ఊరుకొండ (263) ఊరుకొండ పేట(269, 270) పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఊరుకొండ మండలంలోని మొత్తం 22 పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, ర్యాంపులు, మరుగుదొడ్లు, పోలింగ్ ఫర్నిచర్, మొదలగు అన్ని సదుపాయాలు సక్రమంగా కనిపించి కల్పించాలని.. ఎన్నికల పోలింగ్ భవనాలను పరిశుభ్రంగా ఉంచాలని.. ఎన్నికల సెక్టోరల్ అధికారులు ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఈ నాగమణి, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్, మండలంలోనీ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మద్దతు

నవ తెలంగాణ- వనపర్తి



ఉద్యమకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఆ పార్టీ నాయకులు గెలిపించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిన నేపథ్యంలో వనపర్తి లో మేఘారెడ్డిని గెలిపిస్తామని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్పాషా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లు రవిని వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మెగా రెడ్డిని జన సమితి పార్టీ. కండువా, శాలువతో సత్కరించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఖాదర్ పాష మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలో టీజేఎస్ శ్రేణుల ప్రచార నిర్వహించినట్లు తెలిపారు. నీళ్ల, నిధులు, నియామకాలతో వచ్చిన తెలంగాణ 1200 మంది విద్యార్థుల అమరులతో తెచ్చుకుంటే ఈ తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఆస్తిగా మార్చుకున్నారన్నారు. కాబట్టి తెలంగాణ సమాజం మొత్తం ఏకతాటిపై వచ్చి ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే పార్టీలకతీతంగా సంఘాలకతీతంగా ఉద్యమాలు నిర్వహించారో అలాంటి పద్ధతిలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే విధంగా ప్రచారంలో ఒక ఉద్యమంలో గా నిర్వహించాలని అన్నారు. కెసిఆర్‌కు హటావో.. తెలంగాణకు బచావో అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ రాజేష్ కుమార్ శెట్టి, పట్టణ అధ్యక్షులు రఘు నాయుడు, మండల అధ్యక్షులు పెక్కిలి బాలయ్య ,బాలకృష్ణ నాయుడు, శాంతారావు నాయక్, మండల నాయకులు సహదేవుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికల పర్వం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు మంగళ వారం కాంగ్రెస్ పార్టీలోకి అనేకమంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన టువంటి వారు మాట్లాడుతూ పదేళ్ల తెలంగాణ పాలనలో విసిగి వేసారి పోయా మని ఆ పార్టీలో నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి గుర్తింపు లేదని వారన్నారు బలిత్ పల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దాదాపు 50 మంది వరకు టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్లోకి చేరారు పెబ్బేరు మండలం సూగురు, పెద్దమందడి మండలం వెల్టూర్ శ్రీరంగాపురం మండలం కంబల్లాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రేవల్లి మండలం గోపాలపేట గ్రామానికి చెందిన 60 మంది యువకులు పార్టీలోకి చేరారు. వీరిని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తోడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ లోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో. కర్ణాటక రాష్ట్రం బెల్గాం ఎమ్మెల్సీ చెన్నరాజు ఏటి హౌడి హుబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజుల్లాగా డి మొట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ సత్య శివారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

ఎన్నికల పారదర్శకతకు సి విజిల్ యాప్ ఉపయోగించాలి

వనపర్తి : ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు సి విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగినట్లయితే సామాన్య ప్రజలు ఎవరైనా సర్ వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సి విజిల్ యాప్ పోస్టర్ ను విడుదల చేసారు. సి విజిల్ యాప్ ను ప్రతి ఒక్కరూ తమ మొబాయిల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని దాని ఆధారంగా ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగిన లేదా ఎక్కడైనా డబ్బు, మందు, వస్తువుల పంపిణీ వంటి ప్రలోభాలు జరిగితే అట్టి వాటిని వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫోటో లేదా వీడియో తీసి అప్లోడ్ చేయాలని తెలియజేశారు. అప్లోడ్ చేసిన వారి వివరాలు చాలా గోప్యంగా ఉంటాయని అందువల్ల అన్యాయాన్ని ధైర్యంగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. సి విజిల్ యాప్ ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, యం.సి.యం.సి నోడల్ అధికారి పి. సీతారామ్, డి.టి.ఒ బి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి కొండల్ రావు, సి.సెక్షన్ పర్యవేక్షకులు రమేష్ రెడ్డి, ఈ డియం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- పెబ్బేరు

అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి సెక్యులర్ శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ(ఎం) పెబ్బేరు మండల శాఖ సమావేశము లో సిపిఐ(ఏం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, పెబ్బేరు మాజీ ఎంపిటిసి జి బాలయ్య, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి ఖాజా, ఆర్ భాస్కర్, హుస్సేన్ జయరాము, గుమ్మడము వెంకటస్వామి తదితరులు పాల్గొని ఇప్పుడు జరుగుతున్న శాసనసభ ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ మోడీ యొక్క ఆర్థిక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. దరిద్రం, ఆకలి పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ మంత నిర్వీర్యం అయిపోతుంది అని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు ఉడిగంజేస్తూ ప్రజల యొక్క సంపదను దోచి పెట్టే అటువంటి పని వేగంగా మోడీ అమలు చేస్తున్నారన్నారు. అంతా భారతదేశంలో మతతత్వాన్ని పెంచి పోషించి కులాల మధ్య మతాల మధ్య ప్రాంతాల మధ్య వైరుధ్యాల సృష్టించి ఘర్షణలు పెంచే దానికోసం మోడీ యొక్క విధానాలు పనిచేస్తూన్నాయి. ఈ విధానాలు తిప్పి కొట్టాలని తెలిపారు. రాబోయే కాలంలో భారత దేశంలో బిజెపిని ఓడించి సెక్యులర్ వాదులకు మద్దతు ఈవ్వలని పిలుపునిస్తుంది తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బిజెపి యొక్క ఆగడాలకు అడ్డుకట్టేసి బిజెపి అభ్యర్థులను బిజెపి పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీని ఓడించాలని దానియొక్క హిందుత్వ నినాదాన్ని విధానాల్ని తీవ్రంగా సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తుంది. బిజెపి అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎం) పిలుపునిస్తుంది తెలంగాణ రాష్ట్రంలో జరుగు తున్న అయా తాలూకా ల్లోపోటిలో ఉన్న సెక్యులర్ శక్తులుగా ఉన్నటువంటి వ్యక్తులకు శక్తులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తున్నమని తెలి పారు. తర్వాత సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రంలో 19 స్థానాల్లో పోటీ చేస్తుంది ఆ స్థానాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి చట్టసభల్లో ఉంచాలని అవసరాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులుగా జి బాలయ్య , దేవన్న లక్ష్మణ్ హుస్సేన్ తదితరులు పాల్గోన్నారు.

ఎన్నికల ప్రచారంలో చెప్పులు కుట్టిన స్వతంత్ర అభ్యర్థి



కల్వకుర్తి : కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది సుభాష్ వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద మంగళవారం చెప్పులు కుట్టే వ్యక్తి వద్దకు వెళ్లి చెప్పులు కుడుతూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ను గెలిపించాలని విస్తృత ప్రచారం



అచ్చంపేట : పట్టణంలోని15 వార్డ్ బూత్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా, చిక్కుడు వంశీకృష్ణ ను గెలిపించాలని ఆయన సతీమణి డా,చిక్కుడు అనురాధ జెడ్పీటీసి అధ్వర్యంలో మంగళవారం అచ్చంపేట టౌన్ లో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో (ఆరు గ్యారంటీల హామీలను) ఓటర్లకు వివరించారు, సుస్థిర పాలన కాంగ్రెస్ తోనే సాధ్యమని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బడుగు,బలహీన వర్గాల కోసం నిరుద్యోగుల కోసం తెలంగాణ రాష్ట్రనీ సోనియా గాంధీ ఇచ్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమం లో అచ్చంపేట టౌన్ అధ్యక్షులు కటకం రఘురాం, ఐఎల్ టియుసి అచ్చంపేట అధ్యక్షులు ఎండి గౌస్ పాష, మున్సిపల్ ఫ్లోర్ లీడర్,14 వార్డ్ కౌన్సిలర్ గార్లపాటి శ్రీనివాసులు, సీనియర్ నాయకురాలు శారదమ్మ, లావణ్య, కిషోర్ కుమార్, అహ్మద్, యాదయ్య, ఖదీర్, జంగయ్య, ప్రదీప్ పటేల్, జలీల్, తది తరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వెయ్యండి



తాడూర్ : కారు గుర్తుకు ఓటు వెయ్యండి, అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగి ంచాలని ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడూర్ మండలంలోని గుట్టలపల్లి పోల్మూరు మెడిపూర్ ఆకు న్లేకు దురు గ్రామంలో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార రమేష్ ,సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శివలీల, అనిల్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, మాశన్న, బాలగౌడ్ పర్వతాలు, పరమేశ్వర్ ,చింత సత్తి రాజు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ కాంగ్రెస్ ఇద్దరు తోడు దొంగలు : బీఎస్పీ

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త పల్లి కుమార్



తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త పల్లి కుమార్ ఇంటింటిక ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 50 ఏండ్ల పరిపాలనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇచ్చిన ఇండ్లు చూపించి మేము ఇచ్చామని (చనిపోయిన బర్రె పగిలి పోయిన దుత్తడు పాలు ఇచ్చినట్లు) ఉంది అన్నారు. బిఆర్ఎస్ 10 ఏండ్లలో చేయని అభివృద్ధి నన్ను ఇప్పుడు గెలిపించు అని అడిగితే చేతులు కాలాకా ఆకులు పట్టుకున్నట్లు ఉంది అన్నారు. నాగర్ కర్నూల్ గడ్డకు మర్రి జనార్దన్ రెడ్డి నాగం జనార్దన్ రెడ్డి కూచుకుళ్ల దామోదర్ రెడ్డి చీడపురుగు లాంటి వారు అని అన్నారు. అందుకే బహుజన్ సమాజ్ పార్టీ మన కన్న తల్లిలాం టిదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండి పృథ్వీ రాజు జిల్లా ఇంచార్జీ అంతటి నాగన్న అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల పరుష రాములు హర్ష కళ్యాణ్ వెంకటేష్ తిమ్మాజిపేట మండల అధ్యక్షుడు మీడింటి సురేందర్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని చెదురు పల్లి గ్రామానికి చెందిన తగుల్ల ధర్మయ్య ప్రమాదం లో కాలు విరిగి ఉర్కొండ గ్రామంలో చికిత్స పొందుతున్నాడు.దర్మయ ను మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ. 6 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ , మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య,నాయకులు మీసాల అంజయ్య , కొమ్ము అంజయ్య , వెంకటేష్ , రామస్వామి , గోపాల్ నాయక్ , శివ , రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ రెడ్డి ని గెలిపించంత

తిమ్మాజిపేట : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో గోరిట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్లా రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ముసలి దామోదర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు తిరుగుతూ సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరించారు. కెసిఆర్ కుటుంబ పాలన దొరల, పెత్తందారుల దౌర్జన్యాలు అక్రమాలను పారద్రోలాలంటే నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అన్నారు.

శంకర్ రెడ్డికి ఘన నివాళి

వంగూరు : అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున చనిపోవడంతో అది తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అక్కడికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి మహేంద్రనాథ్ ప్రధాన అనుచరుడుగా ఉండేవారు అని గుర్తు చేశారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ ఇల్లు

నవతెలంగాణ- బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓ మహిళ ఇల్లు లేక బాత్రూం లోనే నివాసం ఉంటుండగా ఆమెను కాంగ్రెస్ వారు పలకరించి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని ఆమెకు హామీ ఇచ్చారు. ఇంటింటి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను మొదటగా ఆమోదించి ప్రజలకు అందుబాటులోకి తెస్తుందని కాంగ్రెస్కు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అచ్చంపేట అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ నాయకత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య వెంకటేష్ ఉన్నారు.

మర్రి మెజార్టీ లక్ష్యంగా ప్రచారం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండలంలోని వివిధ గ్రామాలలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి భారీ మెజార్టీ లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని ప్రజలు కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటు చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ వాళ్లను నమ్మొద్దు ఎన్నికల అప్పుడు వస్తుంటారు పోతుంటారు. ప్రజలంతా మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో మరి జనార్దన్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ గ్రామ సర్పంచుల సంగం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ కొత్త వెంకటేష్ సర్పంచులు సత్యమ్ యాదవ్ హరియ నాయక్ నాయకులు జెట్టి వెంకటేష్ ప్రశాంత్ వహీద్ శివ కార్యకర్తలు ఉన్నారు.

నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు ఏర్పాట్లు

- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా

నవతెలంగాణ- కందనూలు

ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు, ఈవీఎంల రిసీవింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు ఉండాలని నాగర్ కర్నూల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ గోదాంలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట శాసనసభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను ఎన్నికల అబ్జర్వర్లు భేరా రామ్ చౌదరి, సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి ఆయన పరిశీలించారు. మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంల రిసీవింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు కౌంటింగ్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో చర్చించారు. పోలింగ్, కౌంటింగ్ మధ్య సమయం తక్కువగా ఉన్నందున కౌంటింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు మిషన్‌మోడ్‌లో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల లే అవుట్ ఆయన పరిశీలించారు. కమ్యూనికేషన్ ప్లాన్ కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించగల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల



నియామకాలు పరిశీలకులకు సంబంధించి ఏర్పాట్లు పోస్టల్ బ్యాలెట్లు స్ట్రాంగ్‌రూంలు, భద్రతా చర్యలు, వీడియోగ్రఫీపై పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సీసీ కెమెరాలు, ఏర్పాటు చేసి వీడియోగ్రఫీ తదితర అంశాలపై చర్చించారు.ఉదయ్ కుమార్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల కౌంటింగ్ ఈవీఎంల రిసీవింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈఈ ని ఆదేశించారు. వారి వెంట అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, డి.ఎస్.పి మోహన్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భాస్కర్, డిఎం సివిల్ సప్లై బాలరాజ్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు, నాగర్ కర్నూల్ ఎమ్మార్వో చంద్రశేఖర్, ఇతర అధికారులు ఉన్నారు.

'బీఆర్ఎస్ పాలనలో హామీలు తప్ప అమలు చేసింది ఏమీ లేదు '

ఊరుకొండ : తెలంగాణ సెంటిమెంట్ అడ్డం పెట్టు కొని.. కల్ల బొల్లి కథలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం హామీలు తప్ప అమలు చేసింది ఏమీ లేదని ఊరుకొండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ. అయ్యుబ్ పాషా విమర్శించారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి పదవిలో ఉండి కూడా మండలంలో ఏలాంటి అభివృద్ధి చేయని లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ పార్టీని, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని వాపోయారు. దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, అర్హులకు అందని దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి ఎన్నో పథకాలు అధికార పార్టీ నాయకులకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని దుయ్యబట్టారు. విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, మనోహర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, బాలస్వామి, యాదయ్య, పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం నాడు అచ్చంపేట మండలం, చౌటపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కే. నర్సింహులు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ కే. వెంకటేష్, ఉపాధ్యాయులు ఆర్. కృష్ణ, ఎం. వెంకట్ నారాయణ, డి. సునితా బాయి పాల్గొన్నారు.

కందనూలు : చాచా నెహ్రూ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి నాగర్ కర్నూల్ వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులు పోలిశెట్టి బాల చిదంబరం అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నాగర్ కర్నూల్‌లో చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా నాగర్ కర్నూల్ వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులు పోలిశెట్టి బాల చిదంబరం ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చిగులపల్లి రమణ కుమార్ కార్యదర్శి కంచర్ల శ్యామ్ సుందర్ యాదగిరి బిలకంటి రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

ఉప్పునుంతల : మండల కేంద్రంలో బిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు బాలమణి మేడం, శ్రీను, వెంకటేష్, పద్మావతి మేడం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తాడూర్ : మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో మంగళవారం బాలల దినోత్సవం ,భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి మండల కేంద్రంలోని కేకే రెడ్డి, సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పెద్దకొత్తపల్లి : పెద్దకొత్తపల్లి మండల కేంద్రంని ఎంఆర్ఎఫ్సీ కార్యాలయంలో నిర్వహించారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎం ఆర్ సి నుంచే పాఠ్య పుస్తకాలను దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు.

గడపగడప ప్రచారం కాంగ్రెస్

బిజినేపల్లి : మండలంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి కూచుకల్ల రాజేశ్వర్ రెడ్డి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొడిదల రామ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కటిక శివకుమార్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నాగరాజు గౌడ్ కర్కుడు యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ యొక్క గడపగడపకి ప్రచారం చేశారు. ఆరు గ్యారంటీల కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకుపోవడంలో యూత్ కాంగ్రెస్ ముందుందని ప్రజల్ని చైతన్యవంతం చేస్తామన్నారు.

విద్యుత్‌ఘాతానికి ఆవు మృత్యువాత

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన గంగదారి వెంకటమ్మ కు చెందిన పాడి ఆవు మంగళ వారం విద్యుత్తు షాక్ తో మృతి చెందింది...వివరాలలోకి వెళితే ఆవు వ్యవసాయం పొలంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ గుర్రై ఆవు మృతి ఆవు మృతి చెందిందని రైతు పేర్కొన్నారు. ఆవు విలువ సుమారు రూ. 1 లక్ష వరకు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ సెక్రటరీ జి. సబిత అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని నాగనులు గ్రామములోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావలని చెప్పారు.జవహర్ లాలా నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ జరుపుకుంటామన్నారు. న్యాయవాదులు మధుసూదన్ రావ్, బాబు పేయిర్స్, సోమ ప్రశాంత రావు, భావాని బాయి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు..

నేడు సర్వసభ సమావేశం

వంగూరు : వంగూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ సమావేశం ఉంటుందని స్థానిక ఎంపీపీ భీమమ్మ ఎంపీడీవో విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి అంశాలపై సమావేశం ఉంటుంది . కావున ప్రతి ఒక్క సర్పంచి ఎంపీటీసీలు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరు అయ్యి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆటల పాటల పోటీలు

బిజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల పాలెం రాంనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని ఆటల పాటల చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రేణుక క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు పచ్చిపాల సుబ్బయ్య సరళ జాంగిర్ పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం..

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని కొట్ర , బైరాపూర్ , పెద్దాపూర్ తదితర గ్రామాలలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

7
నవతెలంగాణ
వనపర్తి
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

వనపర్తి : స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో జీడి, సి ఆర్ పి ఎఫ్, సిఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్, ఎస్ ఎస్ బి తదితర విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రాంకీ ఫౌండేషన్ పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఉచితంగా శిక్షణను ఇవ్వనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. సాయుధ బలగాల నియామకానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో 84 వేలకు పైగా కానిస్టేబుల్ ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుందని పేర్కొన్నాయి. పదో తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 23 ఏళ్ల లోపు వయసు కలిగిన ఓసి అభ్యర్థులు ,26 ఏళ్ల లోపు ఓబిసి ,28 ఏళ్ల లోపు ,ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు శిక్షణ పొందేందుకు అర్హులని పేర్కొన్నాయి. రాంకీ ఫౌండేషన్ పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్లు సంయుక్తంగా నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 600 మంది అభ్యర్థులకు హైదరాబాద్ , గుంటూరు లలో రామ్కి ఫౌండేషన్, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నాయి. వనపర్తి తో పాటు తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని కేంద్రాలలో ఈ నెల 26 న అర్హత పరీక్ష నిర్వహించి 29న ఫలితాలు ప్రకటించనున్నారు. డిసెంబర్ 2తేదీ నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణతో పాటు వసతి భోజనం స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు ఎస్.వి.రామిరెడ్డి గద్దె భాస్కర్ తెలిపారు. రిజిస్ట్రేషన్, తదితర సమాచారం కోసం www.paravastu.org% ýñ<‘ %paravastu creative foundation face book page సంప్రదించాలని, సందేహాలకు 7993084498, 9703651233 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి కుమారుడు చాణక్య రెడ్డి ప్రధాన విధుల గుండా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పట్టణంలోని రెండు, మూడు ,ఆరు ,ఏడవ వార్డులు ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు గడ్డమీద శ్రీనివాసులు, జానకి రాములు, రియాజ్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ సహకారంతో దీపావళి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు జూపల్లి అరుణ్ బహుమతుల ప్రదానం చేశారు. అంతకుముందు గ్రామంలోని కోటగుట్ట ఆంజనేయస్వామిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి అరుణ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. వీపనగండ్లలో దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో వీపనగండ్ల జట్టు గెలుపొందడం జరిగింది.విజేతలకు ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అద్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, పానగల్ సింగ ల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, కల్వరాల నరసింహ, రమేష్ గౌడ్, అఖిల్, వెంకటేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించండి

వీపనగండ్ల : కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించండి అని తుంకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కల్వరాల గ్రామ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సర్దార్ అన్నారు. మండలంలోని కల్వరాళ్ల గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామంలో ఇంటింటి తిరిగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక అభివృద్ధి కోసం కృషి చేసే కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేష్, గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు రాజు యాదవ్ బీఆర్ ఎస్ నాయకులు, రవీందర్ రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల ఆకాంక్ష తీరాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

- జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా

వనపర్తి రూరల్ : తెలంగాణ ప్రజల 1200 మంది విద్యార్థుల అమరులతో తెచ్చుకున్న తెలంగాణ వారి ఆకాంక్ష నెరవేర్చాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఉపాధ్యక్షుడు మల్లు రవిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మేఘారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ ఆకాంక్షల సాధన కొరకై కాంగ్రెస్ పార్టీకి అందరం మద్దతు ఇచ్చి గెలిపిద్దామని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో మెగా రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల తో వచ్చిన తెలంగాణ 1200 మంది విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న ఈ తెలంగాణ ఈనాడు కేసీఆర్ కుటుంబం ఆస్తిగా మార్చుకున్నారని, ఇకనైనా దీన్ని గమనించి తెలంగాణ సమాజం మొత్తం ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఉద్యమంలో పార్టీలకతీతంగా.. సంఘాలకతీతంగా ఉద్యమాలు నిర్వహించామో అలాంటి పద్ధతిలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే విధంగా మన ఈ ప్రచారాన్ని ఒక ఉద్యమంగా నిర్వహించాలని కేసీఆర్ కు హటావో తెలంగాణకు బచావో అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీ రాజేష్ కుమార్ శెట్టి పట్టణ అధ్యక్షులు రఘు నాయుడు మండల అధ్యక్షులు పెకిలి బాలయ్య ,బాలకృష్ణ నాయుడు, శాంతారావు నాయక్ ,మండల నాయకులు సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి రూరల్‌లో..

జోరుగా కాంగ్రెస్ ప్రచారం ..

ఆత్మకూరు : మండలంలోని బాలకృష్ణ గుడి దగ్గర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. గోపన్ పేట,కరివేనతండా ,భౌసింగ్ తాండా,మొదలగు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీపీసీ కల్లు గీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్,బీ.ఆర్.కే ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి ,రాష్ట్ర పార్టీ మెంబర్ కె ప్రశాంత్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ,కే సీత దయాకర్ రెడ్డి ,తులసిరాజు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ , అయుబ్ ఖాన్,,మండల అధ్యక్షులు పరమేష్, జిల్లా అధ్యక్షులు యుగెందర్‌గౌడ్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు..

పెద్దమందడి : కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ నంది హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో అడ్డాకుల మండలం బలీద్ పల్లి గ్రామస్తులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బలిద్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, శ్రీనివాసులు, ఆధ్వర్యంలో బలిజపల్లి గ్రామస్తులైన రవి, మొగులయ్య, కురుమూర్తి, దేవరాజు, చంద్రయ్య, ఏం కుర్మయ్య, కోటయ్య, కురుమూర్తి, ఆంజనేయులు, కృష్ణయ్య, రాములు, యాదయ్య, శివ, మోహన్ కురుమయ్య మేడపల్లి రాఘవేందర్ రంజిత్, పెద్ద కుర్మయ్య, చిన్న బూసన్న, తదితరులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికీ మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పెద్దమందడిలో..

ఘనంగా బాలల దినోత్సవం



మదనాపురంలో..

వనపర్తి రూరల్ : జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన స్వామి పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తూడి మేఘారెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు గా తయా రవుతారని తల్లిదండ్రులు పిల్లలకు చిన్ననాటి నుంచే సన్మార్గంలో నడిపించాలని స్వాతంత్ర నాయకులు చేసినటువంటి పోరాటాలను త్యాగాలను వివరించాలని విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకొని వారికి ఇష్టమైనటువంటి రంగంలో వారిని ప్రోత్సహించాలని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, వారు సరైన మార్గంలో నడవాలంటే తల్లిదండ్రులు పిల్లలపై ప్రతిరోజు శ్రద్ధ వహిస్తూ వారి చేసేటటువంటి పనులను చూస్తూ వారి యొక్క ఇష్టలను అయిష్టాలను తెలుసుకోవాలని అన్నారు. చిన్నారి బాలలంటే జవహర్లాల్ నెహ్రూ కి అమితమైన ప్రేమని చిన్నారి బాలబాలికలు భగవంతునితో సమానమని, అలాంటి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉన్నత మార్గంలో తల్లి దండ్రులు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ బ్రహ్మచారి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , నాయకుల సురేందర్ గౌడ్ , వేణు , రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : మండల కేంద్రంతో పాటు దుప్పల్లి భారతి ట్యాలెంట్ స్కూల్,అజ్జకోలు,కొన్నూర్, దంతనూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజాప్రతినిధులు, పాఠశాలల సిబ్బంది, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ పదవికి మెగా రెడ్డి రాజీనామా

వనపర్తి రూరల్ : పెద్దమందడి మండల ఎంపీపీ మెగా రెడ్డి తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు. ఈ రాజీనామా ఆయన వ్యక్తిగత కారణాలతో తన ఎంపీపీ చిన్న మందడి ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన రాజీనామాను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహకుడు రామ మహేశ్వర్ రెడ్డికి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

పెద్దమందడి ఎంపీపీగా రఘు ప్రసాద్

పెద్దమందడి : పెద్దమందడి ఎంపీపీగా రఘు ప్రసాద్ కొనసాగుతున్నట్లు పెద్దమందడి ఎంపీడీవో అబ్జాలుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పెద్దమందడి ఎంపీపీగా కొనసాగిన మెగారెడ్డి వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా పెద్దమందడి ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో పెద్దమందడి వైస్ ఎంపీపీగా ఉన్న రఘు ప్రసాద్ కు పూర్తిస్థాయిలో ఎంపీపీ బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల ఎంపీటీసీగా గెలుపొందిన రఘు ప్రసాద్ పూర్తిస్థాయిలో ఎంపీపీ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

• ఎన్నికల పరిశీలకులు పీ. వసంత కుమార్



జోగులాంబగద్వాల : ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు పీ. వసంత కుమార్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్సు హాల్‌లో పోలీసు పరిశీలకులు అనుపం శర్మ, వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝుల తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీలు ముందస్తుగా సువిధ ఆప్ ద్వారా అనుమతులు తీసుకొని సమావేశాలు ,ర్యాలీలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. సువిధ యాప్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఏ సమస్య వచ్చినా జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నగదు పట్టుపడితే అట్టి సమాచారం గ్రీవెన్స్ కమిటీకి తెలపాలన్నారు. పోలీసు పరిశీలకులు అనుపం శర్మ, మాట్లాడుతూ ఎన్నికల ప్రభావిత అంశం ఏదైనా ప్రజల దృష్టికి, పార్టీ నాయకుల దృష్టికి వస్తే తన మొబైల్ నెంబర్ 6301754688 కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఏదైనా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుకై గద్వాల ,ఆలంపూర్ నియోజయకవర్గ ల వారిగా నేరుగా తనని గెస్ట్ హౌస్ 10శాతం బెటలియాన్ ఎర్రవల్లి నందు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు తనను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్,జిల్లా భౌగోళిక పరిస్థితులు, రాష్ట్ర సరిహద్దుల లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు , సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వనరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు.వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటి చేసే ప్రతి అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలు ఖర్చు మించకుండా ఉండాలన్నారు. అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేకంగా ప్రాపర్ బ్యాంక్ అకౌంటును, అభ్యర్థి తన ఎన్నికల ఖర్చును ఒక రిజిష్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

• జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత



అలంపూర్ : విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణతో మెలగాలని జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత అన్నారు. మంగళవారం అలంపూర్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్(హెచ్)లలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో జడ్జీ పాల్గొని మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో ఉండాలంటే దృఢ సంకల్పంతో చదవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్‌ను విజ్ఞానం కోసం ఉపయోగించాలని, మనకు తెలిసిన విషయాలను తల్లిదండ్రులకు వివరించి బాల్యవి వాహాల వంటి వాటిని నివారించేందుకు కృషి చేయాలని సూచించారు. మహనీయుల ఆశయాలని ఆదర్శంగా తీసుకోవాలని అ న్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రతి భ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యు లు నాగ రాజు, న్యాయవాదులు సురేష్ కుమార్, కేవి. తిమ్మారెడ్డి, ఆంజ నేయులు, మధుసూదన్, షేక్ హుస్సేన్, లోక్ అదాలత్ ఇన్చార్జి సాయితేజ, వీరేస్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిపల్లె పంటలతో కళకళ

• మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి : రాష్ట్రం సిద్ధించాక సాగునీటి రాకతో ప్రతి పల్లె వరి పంటలతో కళకళలాడు తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గోపాల్‌పేట మండలం మున్ననూరు, జయన్న తిరుమలాపురం, ఏదుట్ల, చెన్నారం, గొల్లపల్లి, చీర్కపల్లి, ఏదుల, అనంతపూర్, కొంకలపల్లి, గౌరీదేవిపల్లి, బండరావిపాకుల, శానాయిపల్లి, నాగపూర్, రేవల్లిలలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఊరికి సాగునీరు తీసుకువచ్చానన్నారు. ఆపద అని వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా చేతనైన సహాయం చేశానన్నారు. నియోజక వర్గంలో 216 గ్రామాలు, తండాలలో ఒకటి, రెండు మినహా దాదాపు అన్నింటికీ సాగునీళ్ల తీసుకువ చ్చానన్నారు. రైతుల పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మతు చేయించానన్నారు. నియోజకవర్గాల్లో మిట్ట మీద ఉన్న ఎత్తు పొలాలకు సాగునీళ్ల అందించేందుకు 64 మినీ ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక్క మున్ననూరు గ్రామంలోనే 4 మినీ లిఫ్టులు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఒక్క గ్రామానికే 80 కరంటు ట్రాన్స్ ఫార్మార్లను ఏర్పాటు చేశామని, 40 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించామని పేర్కొన్నారు. మరోసారి భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని, మరింత అభివృద్ధి చేసి చేయిస్తానని హామీని ఇచ్చారు. 11 సార్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే పాలమూరును ఎండబెట్టి పల్లెలను వల్లకాడు చేసిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరును తీసుకొచ్చానన్నారు. 23 ఏండ్ల కింద జెండా పట్టుకుని ఉద్యమం చేసినం, స్వరాష్టం సాధించినం, అభివృద్ధి చేసి చూపించామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కరెంట్, రైతు బంధు, రైతు రుణమాఫీ వస్తుందని, అందుకు పార్టీలోకి వచ్చానని తెలిపారు. తన మిత్రుడు కెసిఆర్ మంచి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారం లోకి రావడం పక్క అందులో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

చెన్నారం గ్రామానికి చెందిన 20 రజక కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులు, ఎదుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



ప్రతి ఓటర్‌కు స్లిప్పులు అందించాలి

• రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్



నారాయణపేటటౌన్ : ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పులు అందేలా కట్టుదిట్టమైన కార్యాచరణను జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, ఇందుకు అవసరమైన మేర యంత్రాంగం సిద్దం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీలప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని, వివిధ రాజకీయ పార్టీల బీ.ఎల్.ఓ లను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని,సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం : కలెక్టర్

ఎన్నికలసమయం లో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం అని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం స్కిల్డొలప్మెంట్ అధికారులతో నిర్వహించిన ఈవీఎంల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సెక్టోరియల్ అధికారులు ఈవీఎం మిషన్ పై అవగహన కలిగి ఉండాలని ఎన్నికల వేళ ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు గుర్తైన వెంబడి స్పందించి పోలింగ్ కేంద్రానికి చేరుకొని సమస్యను పరిష్కరించే స్థాయికి చేరుకోవాలన్నారు. ఈవీఎంల తరలింపు నుంచి ఎన్నికలు అయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. నారాయణ పేట, మక్తల్ నియోజక వర్గాలకు సంబందించిన ఓటర్ స్లీప్ లు ఇప్పటికే సిద్దంగా ఉన్నాయని వాటిని ఏఆర్ఓలు, బీ.ఎల్.ఓ లతో సమావేశం నిర్వహించి ఓటర్ స్లీప్ లు ఓటర్లకు అందించేటట్లు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, నారాయణ పేట అర్డీఓ రాంచందర్, డీఅర్డీఓ గోపాల్ నాయక్ , సెక్టోరియల్అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నారాయణపేట మండలంలోని జాజాపూర్, కంసాన్ పల్లి, అపక్ పల్లి, చిన్న జట్రం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ బిపి చౌహన్, పోలీసు అబ్జర్వర్ డీ ఐ జి ధ్రువ్‌లు పోలింగ్ ఎన్నికల కేంద్రాలను పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడి గ్రామ ప్రజలతో ముమేకమై మాట్లాడారు.

వాహనాల తనిఖీల్లో 1,45,000 సీజ్

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ వద్ద ఎస్సై వేమన ఆధ్వ ర్యంలో వాహనాల తనిఖీల్లో రూ. 1,45,000 పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. అట్టి రూపా యలను గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

భద్రత, భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్

• అదనపు ఎస్పీ నాగేంద్రుడు



ఊట్కూర్ : ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఎస్ ఎస్ బీ ప్రజలకు భద్రతా,భరోసా కల్పించడానికి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా మంగళవారం సాయంత్రం మక్తల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దాసరి దొడ్డి, కర్ని గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారన్నారు. ప్రజల్లో ధైర్యాన్ని, భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని పోలింగ్ కేంద్రాల దగ్గర సాయుద బలగాలతో కలిసి జిల్లా పోలీసు సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పర్వతాలు, కేంద్ర సాయుధ బలగాలు, లోకల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనల దొంగ అరెస్ట్



అయిజ : అయిజ పట్టణంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్ప డుతున్న వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవా లయంలో నిలిపిన ద్విచక్ర వాహ నాన్ని ఈ నెల 3న ధరూరు మండ లం, ర్యాలంపాడ్ గ్రామా నికి చెందిన నాగరాజు అపహరించారు. తనిఖీల నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని రాయచూరు చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ర్యాలంపాడ్‌కు చెందిన నాగరాజు ద్విచక్ర వాహ నంపై వెళ్తుండగా ధ్రువీకరణ పత్రాలు చూయించాలని పోలీసులు కోరగా ధ్రువపత్రాలు లభించక పోవడంతో పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు. ఈ విచారణలో నాగరాజు కర్ణా టకకు చెందిన మరో ద్విచక్ర వాహ నాన్ని మరికల్ అపహ రించి నట్లు వెల్లడించారని ఎస్ఐ పేర్కొ న్నారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.